

# ప్రజాజ్యోతి

## భద్రాద్రి కొత్తగూడెం

శనివారం | 27 | జులై | 2024 ◆ పేజీలు : 5


## ఆదివాసీ దినోత్సవం రోజున సెలవు ప్రకటించాలి

*భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, జూలై 26, ప్రజాజ్యోతి:*

ఆగస్టు 9వ తేదీ ప్రపంచ ఆదివాసీ దినోత్సవము రోజున ప్రభుత్వం సెలవు ప్రకటించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గిరిజన శాసనసభ్యులు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి ఎమ్మెల్యేలు ధనసరి సీతక్క, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనుకయ్య అశ్వరావుపేట శాసనసభ్యులు జాలే ఆదినారాయణ, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.



◆ అగ్నిమాపక కేంద్రం... బురద మయం ◆ కార్యాలయానికి సొంత భవనం కరువు ◆ రేకుల షెడ్డులో ఫైర్ స్టేషన్ నిర్వహణ

◆ బిక్కుబిక్కుమంటు సిబ్బంది సేవలు

◆ హామీలకే పరిమితమవుతున్న పక్కా భవన నిర్మాణం

◆ పాలకులు మారిన పట్టించుకోని వైనం

2 లో..




# ఆపద శాఖకు... సమస్యల కష్టాలు

**ఎటువంటి విపత్తు ఎదురైనా ముందు గుర్తొచ్చేది అగ్నిమాపక శాఖ సిబ్బందే. ఎక్కడ, ఎటువంటి ఘటన జరిగినా 'మేమున్నామంటూ' ముందుకొచ్చి ప్రాణ, ఆస్తినష్టాలను కాపాడటంలో ముందుండేది వాళ్లే. అంతటి ప్రాధాన్యత ఉన్న వారు సమస్యల నడుమ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. దశాబ్దాల నాటి శిథిల రేకుల షెడ్డులో బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు. అగ్నిమాపక కేంద్రానికి శాశ్వత భవన నిర్మాణం కోసం పాలకులు ప్రతిపాదనలు చేసినా నేటికీ మోక్షం కలగలేదు. ఆపద శాఖకు కష్టాలు తప్పడం లేదు.**



◆ మణుగూరు టౌన్, ప్రజాజ్యోతి

## బాధితులకు న్యాయం చేకూరుతుందనే భరోసా కల్పించాలి : జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

*పాల్వంచ, జులై 26, ప్రజాజ్యోతి:*



పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్ను శుక్రవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ సందర్శించారు. ముందుగా టిఎస్ఎస్పి సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించి,పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లోని అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. డయల్ 100 ఫోన్ రాగానే స్పందించి ఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తూ నివారణా చర్యలు చేపట్టాలని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. మావోయిస్టుల కదలికలపై కూడా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకొని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం అధికారులు మరియు సిబ్బంది సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్,ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు,ఎస్సై శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి

*ఆళ్ళపల్లి, జులై26, ప్రజాజ్యోతి*

ఆళ్లపల్లి మండల పరిధిలో గల అనంతోగు గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న గిరిజన, విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికరమైన ఆహారంతో విద్యా బోధనతో పాటు వారికి ఇష్టమైన క్రీడలలో తప్పనిసరిగా తర్ఫీదు ఇచ్చి జాతీయ స్థాయిలో పథకాలు వచ్చేలా తోడ్పాటు అందించాలని భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. గురువారం రాత్రి ఆళ్లపల్లి మండలాల్లోని అనంతోగు గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలను

మిగతా 2 లో...



## తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బోనాల జాతర

### సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా



*కొత్తగూడెం, జులై 26, ప్రజాజ్యోతి:*

ప్రతీఏటా కులమతాలకతీతంగా అన్నివర్గాల ప్రజలు కలిసిమెలిసి జరుపుకునే పండుగ బోనాల పండుగ అని, అనాదిగా ఈ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తోందని సీపీఐ జిల్లా కార్యదర్శి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. పట్టంలోని బూదిదగడ్డ ఏరియాలో మహంకాళి దేవాలయంలో శుక్రవారం మహాంకాళి అమ్మవారి బోనాల జాతర సందర్బంగా జరిగిన అమ్మవారి రథోత్సవంలో ఆయన పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఆలయ కమిటి ఆహ్వానం మేరకు ఆయన ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. సాబీర్ పాషాకు ఆలయ ప్రధాన అర్చకులు నరేంద్ర భవాని స్వామి, ఆలయ కమిటి సభ్యులు ఘన స్వాగతం పలికారు, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాదిగా వస్తున్న సంస్కృతి, సంప్రదాయాలను ఆచరిస్తూ వాటిని కొనసాగించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఇలాంటి ఉత్సవాలకు ప్రజల మధ్య ఐక్యతను పెంపొందిస్తాయని, రాగద్వేశాలు వీడనాడి ప్రతిఒక్కరు భక్తిమార్గంలో నడిస్తే సమాజం ప్రశాతంగా ఉంటుందన్నారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు మెండుగా పండి ప్రతి ఒక్కరు సంతోషంగా చేసుకునే పండుగను కనికట్టుగా చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాధం, వార్డు కౌన్సిలర్ బోయిన విజయ్ కుమార్, నాయకులు గొనె సురేష్, పాలనాటి ప్రశాంత్ తడితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు నిధులు కేటాయించకపోవడం బిజెపి ఎంపీల అసమర్ధత

### సిపిఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు



*బూర్గంపాడు, జులై 26 ప్రజాజ్యోతి*

కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు నిధులు కేటాయించకపోవడం బిజెపి ఎంపీల అసమర్ధత అని సిపిఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని సారపాక కోడలు నందు కేంద్ర ప్రభుత్వం పెట్టిన బడ్జెట్ను వ్యతిరేకిస్తూ నిరసన తెలిపారు. తెలంగాణకు బడ్జెట్ కేటాయించకపోవడం సిగ్గుచేటు అన్నారు. తెలంగాణ బిజెపి ఎంపీలు ఢిల్లీలోనే ఉండాలని, తెలంగాణ కొత్త ప్రజలు తరిమి కొడతారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పెట్టిన బడ్జెట్ కోటీశ్వరులను శతకోటీశ్వరులకు తప్ప సామాన్య ప్రజలకు కాదని అన్నారు. దేశంలో నిత్యవసర సరుకులు విపరీతంగా పెరిగిపోతున్నాయి కానీ సామాన్య ప్రజలకు బడ్జెట్ ఉపయోగపడే పరిస్థితి లేదన్నారు. రైతన్నకి మద్దతు లేకుండా బడ్జెట్లో ప్రవేశపెట్టిన కేంద్ర మంత్రి నిర్మల సీతారాం ఇంత దారుణంగా మోడీ ప్రభుత్వం ప్రజల ఆకలి కేకలను పెట్టే విధంగా ఈ బడ్జెట్ ఉందన్నారు. ప్రభుత్వాన్ని నిలుపుకునే విధంగా బీహార్, గుజరాత్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు నిధులు ఇచ్చారు తప్ప దేశ ప్రయోజనానికి ఉపయోగపడే బడ్జెట్ కాదని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు పాపినేని సరోజిన, భయ్యా రాము, కనకం వెంకటేశ్వర్లు, పి చంద్రరావు, బత్తుల ఏడుకొండలు, మరియమ్మ, నాగమణి, పద్మ, రజిత, మంజుల రామ, తదితరులు పాల్గొన్నారు.

# ఆపద శాఖకు సమస్యల కష్టాలు

*మణుగూరు టౌన్, జులై 25, ప్రజాజ్యోతి:*

ఆపదలో అగ్నిని చల్లారిసి ప్రమాదాల బారి నుండి ప్రజలను కాపాడే అగ్నిమాపక శాఖకు మణుగూరు మండల కేంద్రంలో బురద కష్టాలు ఎదురవుతున్నాయి. ఆపద శాఖకు సమస్యల కష్టాలు వెంటాడుతున్నాయి. దీంతో ఆపద వచ్చిందంటే. ప్రమాదం జరిగినప్పుడు ఆదుకునే పరిస్థితి లేకుండా పోతోంది. మండల కేంద్రమైన మణుగూరు పట్టణంలోని శ్రీశ్రీ నగర్ లో 2008 లో నాటి బూర్గంపాడు నేటి పినపాక ఎంఎల్ఏ పాయం వెంకటేశ్వర్లు చేతుల మీదుగా అగ్నిమాపక కేంద్రం ప్రారంభమైంది. నాటి నుండి నేటి వరకు ఫైర్ స్టేషన్ కు సరైన భవనాలు లేక దాతల సహకారంతో అందించిన రేకుల షెడ్డులోనే శకటాన్ని నిలిపి సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. సరైన సౌకర్యాలు లేక ఇబ్బందుల గురవుతున్నారు. చాలా ఏళ్ల నాటి ఫైర్ స్టేషన్ కు సరైన భవనాలు లేక రేకుల షెడ్లతోనే కాలం వెల్లదీస్తున్నారు. దీనికి తోడు వర్షాకాలం కావడంతో ఫైర్ స్టేషన్ ఆవరణ మొత్తం మోకాలి లోతు నీళ్లతో దర్శనమిస్తుంది. రోడ్లన్నీ బురదమయం కావడంతో ఫైర్ వాహనం ఒక్క అడుగు కూడా ముందుకు కదలని పరిస్థితి నెలకొంది.

**తప్పని వెతలు...**

అగ్నిమాపక కేంద్రం సమస్యల నడుమ సతమతమవుతోంది. ఫైరింజనకు



నీరు లేకపోవడంతో అవస్థలు పడాల్సి వస్తోంది. అగ్నిమాపక కేంద్రంలో ఏళ్ల తరబడిగా నెలకొన్న సమస్యలు పరిష్కారం కావడం లేదు. సమస్యలతో అగ్నిమాపక కేంద్రం కొట్టుమిట్టాడుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారు. అగ్నిమాపక కేంద్రం ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకు పక్కా భవనము మంజూరు చేయలేదు. అలాగే ప్రధానంగా అగ్నిమాపక కేంద్రం ప్రారంభించినప్పటి నుంచి ఫైరింజనకు నీటి వసతి కూడా కల్పించలేదు. ఫైరింజనకు నీరు నింపాలంటే సిబ్బంది స్థానిక సింగరేణి, చెరువులు, కుంటలు, ప్రైవేటు, రైతు బోర్లను ఆశ్రయిస్తున్నారు. ఏళ్ల తరబడిగా ఫైరింజనకు నీటి వసతి లేక అగ్నిమాపక సిబ్బంది పడుతున్న కష్టాలు వర్ణణాతీతంగా మారాయి. ఫైరింజనకు నీళ్లు నింపేందుకు సిబ్బందికి ఇబ్బందులు తప్పడం లేదు. కాగా పక్కా భవనానికి నోచుకోని అగ్నిమాపక కేంద్రం లేక ఇరుకైన గదిలోనే సిబ్బంది ఉండాల్సి వస్తోంది.

**సమస్యలు ఇలా... మంటలు ఆరేదెలా..?**

ఎక్కడైనా అగ్ని ప్రమాదం సంభవిస్తే.. అక్కడికి అత్యంత వేగంగా చేరుకొని, సహాయక చర్యలు చేపట్టగలిగితేనే ప్రమాద తీవ్రత, నష్టాన్ని తగ్గించవచ్చు. అదే ఘటనా స్థలానికి చేరుకోవడంలోనే ఆలస్యమైతే ప్రమాద తీవ్రత మరింత పెరిగి నష్టమూ అధికమవుతుంది. అగ్నిమాపక కేంద్రానికి సరైన రోడ్డు సౌకర్యం లేకపోవడం, ఒకెత్తయితే విద్యుత్, కేబుల్ తీగలు, కారణంగా వాహనం రాకపోకలకు ఆలస్యం అవుతోందని, తీవ్ర ఇబ్బందిగా ఉందని సిబ్బంది పేర్కొంటున్నారు. పారిశ్రామిక కేంద్రంగా ఉన్న మణుగూరు ఏరియాలో అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు సత్వరమే వెళ్లడం చాలా ముఖ్యమని, లేకుంటే నష్టం పెరుగుతుందని సిబ్బంది చెబుతున్నారు. ఇలాంటి తరుణంలో ఏదైనా ప్రమాదం జరిగి...ఫోన్ చేస్తే...సిబ్బంది గంట కొట్టుకుంటూ వచ్చే వరకు పుణ్యకాలం కాస్తా పూర్తవుతుంది. అగ్నికి ఆస్తి ఆహుతి అవుతోంది. బాధితులకు బూడిదే మిగులుతోంది. ఏళ్లుగా ఇదే పరిస్థితి. పారిశ్రామికంగా కీలకమైన ఈ ప్రాంతంలో అగ్నిమాపక కేంద్రం పటిష్టంగా ఉండాల్సిన అవసరం ఉందని, సమస్యలను పరిష్కరించడంతో పాటు అవసరమైన సిబ్బందికి ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.


**పాలకులు మారిన పట్టించుకోని వైనం..**

ఫైర్ స్టేషన్కు పట్టణంలో అనుకూలమైన స్థలంతో పాటు, శాశ్విత భవనం కోసం నిధులు మంజూరు చేయాలని అటు ఫైర్ అధికారులు, ఇటు ప్రజలు ఏళ్ల తరబడి కోరుతున్నా నాయకులు ఇస్తున్న హామీలు ఉత్తవిగా మిగిలాయి. ప్రభుత్వాలు పాలకులు మారుతున్న అగ్నిమాపక భవనానికి మాత్రం మోక్షం లభించడం లేదు. ఇప్పటికైనా స్థానిక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు స్పందించి ప్రత్యేక చొరవ తీసుకొని అగ్ని మాపక కేంద్రానికి పక్కా భవనం మంజూరు చేయడంతో సమస్యలను పరిష్కరించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## ఆశ్రమ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి

(మొదటి పేజీ తరువాయి...)

ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా కాచన పల్లి క్రీడా పాఠశాలలో క్రీడాంశాలలో సాధన చేస్తున్న విద్యార్థులను మరియు కోచులు విద్యార్ధినీ విద్యార్థుల ప్రతి ఒక్క ఆట ఎలా తర్ఫీదు ఇస్తున్నది క్షుణ్ణంగా పరిశీలించారు. తప్పనిసరిగా తరిఫీదు ఇచ్చి రాష్ట్రస్థాయిలోనే కాక జాతీయ స్థాయిలో పధకాలుసాదించాలి అన్నారు. అనంతోగు బాలికల ఆశ్రమ పాఠశాలల్లోని తరగతి గదులు, కిచెన్ షెడ్డు, డార్మెటరీ, డైనింగ్ హాలు పరిసరాలు పరిశీలించి మెనూ ప్రకారం విద్యార్థిని విద్యార్థులకు సరిగా భోజనం పెట్టడం లేదని ఆయన గమనించి విద్యార్థులతో కలిసి ఆయన భోజనం చేసి మెనూ ప్రకారము భోజనం లేదని హెచ్ఎం పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, అనంతోగు హెచ్ఎం బావ సింగ్ కు షోకాజ్ నోటీస్



జారీ చేయాలని డిడి ట్రైబల్ వెల్ఫేర్కు ఆదేశించారు. కమిషనర్ సూచనల మేరకు తప్పనిసరిగా రాత్రిపూట ముగ్గురు టీచర్లు ఉండి విద్యార్థిని, విద్యార్థులకు సబ్జెక్టులకు సంబంధించిన స్టడీ చేయించాలని, ఉపాధ్యాయులు అందరూ స్థానికత పాటించాలని అన్నారు. విద్యార్థినిల యొక్క సబ్జెక్టులకు సంబంధించిన అంశాలను ఆయన పరిశీలించారు. వర్షాకాలం నడుస్తున్నందున విద్యార్థిని విద్యార్థులకు తప్పనిసరిగా వైద్య పరీక్షలు చేయించాలని, ఏఎన్ఎం 24 గంటలు విధులు నిర్వహించాలని, ప్రతిరోజు విద్యార్థినీ విద్యార్థులకు తప్పనిసరిగా వైద్య పరీక్షలు నిర్వహించి ఎవరైనా విద్యార్థులు అస్వస్థతగా ఉంటే వెంటనే దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి వైద్య పరీక్షలు చేయించాలని అన్నారు. ప్రతిరోజు విద్యార్థిని విద్యార్థులకు తాజా కూరగాయలతో మెనూ ప్రకారం భోజనం అందించాలని, కరెంటు సమస్య, మంచినీటి సమస్య అనేది ఉండకూడదని, రాత్రి పూట పిల్లలు ఎవరు బయటకు రాకుండా చూడాలని అన్నారు. విద్యార్థిని విద్యార్థుల పట్ల అలసత్వం వహించే హెచ్ఎం మరియు ఉపాధ్యాయులకు శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడల అధికారి గోపాలరావు, క్రీడాపాఠ శాల ప్రధానోపాధ్యాయురాలు శారద, పాఠశాల సిబ్బంది క్రీడా శిక్షకులు ఆర్చరీ కోచ్ గొంది మారప్ప, అథ్లెటిక్స్ కోచ్ నాగరాజు, వాలీబాల్ కోచ్ రవి తదితరులు పాల్గొన్నారు.

## గుంతల మయంగా రహదారి

### పాలకులు మారిన పట్టించుకోని వైనం
### ఆధారి మెరుగుపరచాలని గ్రామస్తుల ఆవేదన

*ఆళ్ళపల్లి, జులై 26, ప్రజాజ్యోతి*



ఏ రోడ్డు చూసినా ఏమున్నది గర్వకారణం అన్నట్లుగా రహదారులు తయారయ్యాయి. దేశానికి గ్రామాలే పట్టుకొమ్మలని చెబుతున్న పాలకుల మాటలు నీటి మూటలుగానే మిగిలిపోతున్నాయి. చినుకు పడితే చాలు రహదారులన్నీ చిత్తడిగా మారిపోతున్నాయి,. బోడయికుంట బోర్డయి పక్క విధి రోడ్డు పరిస్థితి సంవత్సరాల నుంచి ఇక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టుగా తయారైంది. గుంతల, బురదమయంగా రోడ్లన్నీ దారుణంగా ఉన్నాయి. ఓ మోస్తారు వర్షానికే చిత్తడిగా మారి బురదమయం అవుతున్నాయి. పంచాయతీ అధికారులు కనీసం బ్లీచింగ్ పౌడర్ చల్లే వారు కరువయ్యారని గ్రామస్తులు వాపోతున్నారు. సీజనల్ వ్యాధులు సమీపిస్తున్న తరుణంలో గుంతలలో నీళ్లు నిలిచి దోమలు వృద్ధి చెందే ప్రమాదం ఉందని తెలిసినా అధికార యంత్రాంగం పట్టించుకునే పాపాన పోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే రోడ్లను మరమ్మతులు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# పులిగళ్ల మాధవరావు జన్మదిన వేడుకలు





**ఇల్లందు, జులై 26, ప్రజాజ్యోతి:**

ఇల్లందు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పులిగళ్ల మాధవ రావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం పట్టణంలోని ఐత ఫంక్షన్‌హాల్‌లో పులిగళ్ల టీమ్ బాధ్యులు ఎస్.కె. చోటు ఆధ్వర్యంలో జన్మదినకేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తల సేమియా వ్యాధిగ్రస్తుల కోసం యూత్ టీమ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరంలో సుమారు 100 మంది రక్త దానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్ జనగం కోటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండ్యాల హరికృష్ణ, పర్రె శ్రీనివాస్, నూకల మురళీకృష్ణ యాదవ్, చెన్నూరు కృష్ణ, ఎల్. కృష్ణ, యండి. యాకూబ్, దళితరత్న మేకల శ్యామ్ మాదిగ, పులిగళ్ల గంగాధర్, ఈసం నరసింహారావు, బాలప్రసాద్, మాదిగ జేఏసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదూరి రవి, వడ్లకొండ శ్రీను, బాల ప్రసాద్, ములుగులూరి రమేష్ గౌడ్, పాలడుగు రాజశేఖర్, ఐలయ్య, పులిగళ్ల యూత్ కమిటీ సభ్యులు సమంత్, నిరంజన్, సిహెచ్. రఘు, సందీప్, సాదిక్ పాషా, సంకూరి సాంబమూర్తి, గురుబ్రహ్మ, నేలమర్రి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.





## పంచాయతీ కార్యదర్శులకు ఘన వీడ్కోలు



**ఇల్లందు, జులై 26, ప్రజాజ్యోతి:**

ఇల్లందు మండలంలోని పంచాయతీ కార్యదర్శులుగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న 18 మంది కార్యదర్శులకు శుక్రవారం సుదిమళ్ల రైతు వేదికలో నిర్వహించిన సన్మాన సభ, ఆత్మీయ సమ్మేళనంలో ఘన వీడ్కోలు పలికారు. అనంతరం ఎంపీడీఓ ధన్ సింగ్, ఎంపీవో చిరంజీవిలు కార్యదర్శులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అదేవిదంగా నూతనంగా బదిలీపై పంచాయతీ కార్యదర్శులుగా వస్తున్న వారిని సిబ్బందికి పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్ ఏఈ రాజు, ఏపిఓ శంకర్, ఐకేపీ ఏపియం దుర్గారావు, కార్యాలయ సూపరింటెండెంట్ ప్రవీణ్, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## అర్హులందరికీ గృహజ్యోతి పథకం అమలుచేయాలి మహంకాళి రామారావు

**ఆరు గ్యారంటీలు అర్హులకు అందాలి**
**విద్యుత్ అధికారులు పేదలపై చూపుతున్న వివక్షకు అడ్డుకట్ట వేయాలి**
**ఏజెన్సీ ప్రాంత ఎమ్మెల్యేలు తక్షణమే చర్యలు తీసుకోవాలి**

**బూర్గంపాడు జూలై 26 ప్రజాజ్యోతి**

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల పథకంలో భాగం గృహ జ్యోతి ఒకటి. 200 యూనిట్లు లోపు ఉన్న అర్హత కల్గిన ప్రతి తెల్లరేషన్ కార్డుదారులందరికి ఉచితం అని ప్రభుత్వం తెలిపింది. కొన్ని అవకతవకలు, వల్ల కరెంట్ బిల్లు వచ్చినా, అవి కట్టవద్దని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మీడియా సమావేశంలో తెలియజేసారు. అయినా విద్యుత్ అధికారులు మీది ఆన్లైన్ అవ్వలేదు కాబట్టి తప్పకుండా బిల్లు కట్టాలని లేనియెడల విద్యుత్ కలక్షన్ తొలిగించడంజరిగిద్ద నిప్రజ ల నుభ య బ్రాంతుల కుగురి చేస్తున్నారు. అసలే ఏజెన్సీ ప్రాంతం



,ప్రస్తుతం వర్షాకాలం లో గోదావరి ముంపు ప్రాంతంకావడంవలనఒకప క్కవిషసర్పాలు,మరి వైపు సీజనల్ వ్యాధులు వ్యాపిస్తాయి. కనుక ఏజన్సీ ప్రాంతంలో ఉన్న ఎమ్మెల్యే లు ప్రత్యేక చొరవ తీసుకోని ఈ సమస్యకు పరిష్కారం చూపించాలని తక్షణమే విద్యుత్ అధికారులతో చర్చించి ఏజెన్సీ ప్రాంతాల్లో సమస్యలు పరిష్కరించాలని బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు మహంకాళి రామారావు బీసీ సంఘం తరుపున విజ్ఞప్తి చేశారు.

## తెలంగాణ బడ్జెట్ అన్ని రంగాల అభివృద్ధికి నిదర్శనం : బర్ల నాగమణి

**బూర్గంపాడు జూలై 26 ప్రజాజ్యోతి**



తెలంగాణ ప్రభుత్వం ఆర్థిక శాఖ మంత్రి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తెలంగాణ బడ్జెట్ అన్ని రంగాల అభివృద్ధికి నిదర్శనమనిపినపాక నియోజకవర్గం మహిళాఅధ్యక్షురాలుబ ర్లనాగ మ ణిప్రశ ంసించారు. గురువారం అసెంబ్లీలో ప్రవేశపెట్టినబడ్జెట్ పైఆమెమాట్లాడుతూ అన్ని వర్గాలకు సముచిత న్యాయం కల్పించే విధంగా ప్రజా ఆమోదంగా బడ్జెట్ ఉందని కొనియాడారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో బంగారు తెలంగాణ సంక్షేమ పథకాలు లక్ష్యంగా ఆరు గ్యారెంటీ ల అమలు తో ప్రజాపాలన కు అనుకూలంగా ఉందని ఆమె అన్నారు తెలంగాణ ప్రజల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని ఉజ్వల భవిష్యత్తు ఈ బడ్జెట్ అని అన్నారు. వ్యవసాయ రంగానికి విద్యారంగానికి వైద్య రంగానికి విద్యుత్ రంగానికి పరిశ్రమలకు సంక్షేమపథకాలుకు పెద్దపీటవేయడంహర్షనీయమని ఆమె అన్నారు.

## ఘనంగా చంద్ర రామయ్య వర్ధంతి

**17వ వర్ధంతి సందర్భంగా మెగా హెల్త్ క్యాంప్**

**జూలూరుపాడు, జులై 26, ప్రజాజ్యోతి**

సిపిఐ జూలూరుపాడు మండల సమితి ఆధ్వర్యంలో చంద్రా రామయ్య 17వ వర్ధంతి సందర్భంగా జూలూరుపాడు లో మెగా హెల్త్ క్యాంప్ ను సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు ప్రారంభించారు. చంద్ర రామయ్య స్థూపం వద్ద 17 వ వర్ధంతి సభ నిర్వహించారు. అనంతరం భాగం హేమంతరావు మాట్లాడుతూ చంద్ర రామయ్య పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించారని ప్రజా సమస్యల కొరకు నిరంతరం శ్రమించాడని రైతు సంఘం నాయకుడిగా మండలంలో అనేక సమస్యలపై బలమైన పోరాటాలు నిర్వహించారు, చంద్ర రామయ్య ఆశయ సాధన కోసం కృషి చేయాలని వారి స్మారక స్థూపం వద్ద పూలమాల వేసి నివాళులర్పించారు. సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఖమ్మం జిల్లా కార్యదర్శులు ఎస్కే సాబీర్ పాషా పోటు ప్రసాద్ మాట్లాడుతూ చంద్ర రామయ్య ,సగ జీవితం కమ్యూనిస్టు పార్టీకి త్యాగం చేశారని కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి మండలంలో పార్టీని అభివృద్ధి పదంలో నడపడంలో తన వంతు కృషి చేశారని చంద్ర రామయ్య వర్ధంతి రోజు ఈ మెగా హెల్త్ క్యాంపులో 500 మంది వైద్య పరీక్షలకు హాజరయ్యారు, హెల్త్ క్యాంపు నిర్వహించిన సిపిఐ మండల సమితిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, చంద్ర నరేంద్ర కుమార్, సలిగంటి శ్రీను, చంద్రగిరి శ్రీనివాస్, తోట రామాంజనేయులు చిరుమామిళ్ల వెంకటేశ్వర్లు, కుమారి హనుమంతరావు, సిపిఐ మండల కార్యదర్శి గుండేపిన్ని వెంకటేశ్వర్లు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్.కె నాగులమీరా, సిపిఐ నాయకులు, ఎల్లంకి మధు యాస రోశయ్య, సామేలు, తూము కోటయ్య, కొండ వీరయ్య, ఎస్.కె చందు పాషా, తదితరులు పాల్గొన్నారు.





## కాకర్ల గ్రామంలో హెల్త్ క్యాంపు



**జూలూరుపాడు, జూలై 26 ప్రజాజ్యోతి**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆధ్వర్యంలో మండల లోని కాకర్ల గ్రామంలో హెల్త్ క్యాంపు నిర్వహించారు . ఈ క్యాంపులో మొత్తం 92 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు ,వారిలో ఆరుగురు జ్వరంతో , మిగతావారు మైనర్ ఎలిమెంట్స్ తో బాధపడుతున్న వారికి , దానితో పాటుగా జలుబు దగ్గుతూ కూడా బాధపడుతున్న వారికి వైద్య సేవలు అందించారు అని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటేశ్వర్లు , సి హెచ్ ఓ వెంకటేశ్వర్లు , హెల్త్ అసిస్టెంట్ కృష్ణ ఏఎన్ఎం అనూష ఆశా వర్కర్ తదితరులు పాల్గొన్నారు .

# రుణాలకు ఏ లింకు పెట్టకుండా రుణమాఫీ రైతులకు అందజేయాలి

## సిపిఎం మండల కార్యదర్శి యాస నరేష్



**జూలూరుపాడు, జూలై 26, ప్రజాజ్యోతి**

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రుణ మాఫీ ఒకపక్క మండలంలో పూర్తి స్థాయిలో రుణాలకు లింకు పెట్టకుండా రుణమాఫీ రైతులకు అందజేయాలని సిపిఎం మండల కార్యదర్శి యాస నరేష్ డిమాండ్ చేశారు . కొందరి రైతులకు రుణమాఫీ రాక ఎప్పుడు రుణమాఫీ వస్తుందని ఎదురు చూస్తూంటే జూలూరుపాడు మండల కేంద్రంలోని ఏపీజీబీ గ్రామీణ బ్యాంక్ నుండి రైతు రుణాలు తీసుకున్న రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ వచ్చిన రైతులకు వేరువేరు అప్పులకు లింకు పెట్టి డ్వాక్రా సంఘాల రుణాలకు లింకు పెట్టి రైతులను బ్యాంక్ అధికారులు ఇబ్బంది పెడుతున్నారని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి యాసా నరేస్ అన్నారు. జూలూరుపాడు మండలంలో ఏపీజీవీబీ గ్రామీణ బ్యాంకు నందు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీలో రుణమాఫీ వచ్చిన రైతులకు తక్షణమే రీ షెడ్యూల్ చేసి రైతులకు రుణాలు అందించమని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులను బేకారత్ చేస్తూ బ్యాంక్ అధికారులు రైతులను ఇబ్బంది పెడుతూ డ్వాక్రా రుణాలకు ఇతరత్రా రుణాలకు లింకు పెట్టి రైతులను ఇబ్బంది పెడుతున్నారని ఆయన అన్నారు. తక్షణమే ప్రభుత్వం కలగజేసుకొని రుణమాఫీ రీ షెడ్యూల్లో ఎటువంటి షరతులు లేకుండా ఏ రుణాలకు లింకు పెట్టకుండా రుణమాఫీ రైతులకు అందజేయాలని లేని ఎడల రైతులతో పోరాటం నిర్వహిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

# ఛీటింగ్ చేసిన వ్యక్తిపై కేసు నమోదు



**టేకులపల్లి, జూలై 26, ప్రజాజ్యోతి:**

తన లారీని తానే తరలిచి అమ్ముకున్న యండి. ఖాజా సలీముద్దీన్ అనే వ్యక్తిపై చీటింగ్ కేసు నమోదు చేసినట్టు టేకులపల్లి సిఐ తాటిపాముల సురేష్ తెలిపారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. 2023 జనవరి నెలలో చోళ మండలం ఫైనాన్స్ ద్వారా రూ. 8 లక్షలను లారీ కోసం లోన్ తీసుకోవడం జరిగిందన్నారు. లారీ కొనుగోలు చేసి బొగ్గు ట్రాన్స్ పోర్టుకు ఉపయోగిస్తున్నాడని పేర్కొన్నారు. గత కొన్ని నెలల నుంచి లారీ కిరాయిలు లేకపోవడంతో అప్పులు ఎక్కువై లారీ ఫైనాన్స్ కు సంబందించిన నెలవారి వాయిదాలు కూడా కట్టలేని పరిస్థితి వచ్చిందని తెలిపారు. ఈ క్రమంలో ఫైనాన్స్ వాయిదాలు కట్టకుండా ఉండాలంటే ఆ లారీని ఎవరో గుర్తు తెలియని దొంగలు దొంగిలించినట్లుగా అందరిని నమ్మించి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయిస్తే ఫైనాన్స్ ఇబ్బంది ఉండదనే ఆలోచనతో తన లారీని తానే తరలించి అమ్మడం జరిగిందన్నారు. అంతేకాకుండా లారీని ఎవరికైనా పాత బండిగా చెప్పి తుక్కు (స్క్రాప్) గా అమ్మి వచ్చిన డబ్బులను అవసరాలకు వాడుకోవచ్చని అట్టి లారీని విజయవాడ ఆటోనగర్ కు చెందిన ఎస్.కె. రహేమన్ కు అమ్మినట్లు విచారణలో తెలిందన్నారు. తన లారీని ఎవరో గుర్తు తెలియని దొంగలు దొంగిలించినట్లుగా ఫైనాన్స్, పోలీసులను నమ్మించి పోలీస్ స్టేషన్ నందు తప్పుడు ఫిర్యాదు చేసినందున యండి. ఖాజా సలిముద్దీన్ పైకేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో బోడు ఎస్సై పి. శ్రీకాంత్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాల్లో వెలిసిన మావోయిస్టు పోస్టర్లు

**చర్ల, జులై 26, ప్రజాజ్యోతి:**

చర్ల మండలం కేంద్ర పరిధిలో ఉన్న కలివేరు ,ఆర్ .కొత్తగూడెం గ్రామాలలో శుక్రవారం నాడు వెలసిన మావోయిస్టు పోస్టర్లు, పీడిత ప్రజల విముక్తి కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగం వృధా కాదు, వారి ఆశయాలను ,ఆదర్శాలను, విప్లవ త్యాగాలను గుర్తుగా జులై 28వ తారీఖు నుండి ఆగస్టు 3 వ తారీఖు వరకు అమరుల సంస్మరణ వారాని జరపాలని తెలిపారు. ప్రజలపై మావోయిస్టు పార్టీపై కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు కొనసాగిస్తున్న విప్లవ ప్రతిఘటన యుద్ధం "ఆపరేషన్ కగార్ "ను వ్యతిరేకించండి. సామ్రాజ్య వాదులకు ,దళారి దోపిడి వర్గాలకు సేవ చేస్తూ ,ప్రజల సంక్షేమాన్ని మరిచిన బ్రాహ్మణ హిందుత్వ ఫాసిస్టు బీజేపీ ప్రభుత్వాన్ని వ్యతిరేకించండిఅని తెలంగాణ రాష్ట్ర కమిటీ సిపిఐ మావోయిస్టు పార్టీ పేర్కొన్నారు.

# హాస్టల్ లను సందర్శించిన చైర్మన్, కమిషనర్

**ఇల్లందు, జులై 26, ప్రజాజ్యోతి:**

మున్సిపాలిటీ పరిధిలో పలు హాస్టల్ లను శుక్రవారం మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, కమిషనర్ యాదగిరిలు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హాస్టల్ లలో శుభ్రత పాటించాలని, రోజు విడిచి రోజు ఫాగింగ్ తో పాటు హాస్టల్ పరిసరాలు మొత్తం బ్లీచింగ్ చల్లాలని సిబ్బందికి సూచించారు. వర్షాకాలం పిల్లలకు సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉన్నందున హాస్టల్ అన్ని పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. వార్డెన్ లకు పలు సూచనలు, సలహాలు చేశారు. అనంతరం పిల్లలతో కాసేపు ముచ్చటించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులు రాకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వాంకుడోత్ తార, మున్సిపల్ మేనేజర్ అంకు షావలి, జవాన్లు ప్రకాష్, కళ్యాణ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.





# జామే మసీద్ అధ్యక్షకార్యదర్శులుగా ఎన్నికైన ఫయాజ్ ఉల్ హస్సేన్, ఇబ్రహీం ఖురేషి

**పాల్వంచ, జులై 26, ప్రజాజ్యోతి:**

పట్టణ పరిధిలోని అబ్దుల్ కలాం టవర్ సెంటర్ లోని జామే మసీద్ లో శుక్రవారం నిర్వహించిన జామే మసీద్ అధ్యక్షా, కార్యదర్శుల ఎన్నికలలో అధ్యక్షా పదవికి పోటీ చేసిన ఎమ్ డి ఫయాజ్ ఉల్ హస్సేన్ ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, కార్యదర్శి పదవికి మోజువాణి పద్దతిలో నిర్వహించిన ఎన్నికలలో ఎమ్ డి ఇబ్రాహీం ఖురేషి కార్యదర్శి గా ఎన్నికైయ్యారు. గతంలో ఉన్న పాత కమిటీ ని సుమారు రెండు నెలల క్రితం రద్దు చేసి, ఖాజా అహ్మద్ ఆధ్వర్యంలో స్టీరింగ్ కమిటీని నియమించారు. ఈ నెల 12న జామే మసీద్ పరిధిలో ఉన్న రెండు మసీదుల తో పాటు, జామే మసీద్ లో జులై 26న ఎన్నికలు నిర్వహించనున్నట్లు నోటిఫికేషన్ ప్రకటించారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈ నెల 25 సాయంత్రం వరకు మసీద్ కార్యాలయంలో అందచేయాలని కోరారు. అయితే అధ్యక్షా





పదవికి కేవలం ఒక దరఖాస్తు మాత్రమే రావటంతో అధ్యక్షా పదవికి పోటీలో ఉన్న ఎమ్ డి ఫయాజ్ ఉల్ హస్సేన్ ఎన్నిక ఏకగ్రీవం అయినట్లు స్టీరింగ్ కమిటీ ప్రకటించింది. ఇది ఇలా ఉండగా కార్యదర్శి పదవికి మొత్తం ముగ్గురు నామినేషన్ వేశారు. వీరిలో ఇబ్రహీం ఖురేషి, మాజిద్ ఖురేషి, గౌస్ పాషా లు ఉన్నారు. శుక్రవారం నమాజు అనంతరం జరిగిన కార్యదర్శి పోటీలలో మోజువాణి పద్దతిలో నిర్వహించిన ఎన్నికలలో ఇబ్రహీం ఖురేషి కంటే మాజిద్ ఖురేషి, గౌస్ పాషా లకు తక్కువ మెజార్టీ రావటంతో స్టీరింగ్ కమిటీ కన్వీనర్ ఖాజా అహ్మద్, ఇబ్రహీం ఖురేషిని, కార్యదర్శిగా ప్రకటించారు. ఒక సందర్భంలో కార్యదర్శి ఎన్నిక ఉద్రిక్త వాతావరణం మధ్య కొనసాగింది. ఒక దశలో తోపుసలాట కూడా జరిగింది. అయితే ముస్లిం పెద్దలు జోక్యం చేసుకొని కార్యదర్శి ఎన్నిక సజావుగా అయ్యేటట్లు చూడడంతో వివాదం సద్దు మణిగింది. జామే మసీద్ అధ్యక్షా, కార్యదర్శులుగా ఎన్నికైన ఫయాజ్ ఉల్ హస్సేన్, ఇబ్రాహీం ఖురేషి లను పలువురు ముస్లిం పెద్దలు అభినందించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు ఎమ్ డి ఫయాజ్ ఉల్ హస్సేన్, ఎండి ఇబ్రాహీం ఖురేషి లు మాట్లాడుతూ.. ఎన్నికలు సజావుగా జరిగెందుకు సహకరించిన స్టీరింగ్ కమిటీకి, ఎన్నికల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్ లో తాము చేపట్టబోయే పనులకు కూడా ఇదే రకమైన సహకారం అందించాలన్నారు. మరో వారం రోజులలో మిగితా కమిటీ సభ్యులను ఎన్నుకొని, పూర్తి స్థాయి కమిటీ ని ప్రకటిస్తామన్నారు. ఈ సందర్భంగా పలువురు ముస్లిం సోదరులు అధ్యక్ష, కార్యదర్శులను ఘనంగా సన్మానించారు.

# బడ్జెట్ లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం

## కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి అరకోరా నిధులు

## జూలూరుపాడు: ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుగులోత్ వంశీ

**జూలూరుపాడు ,జులై 26, ప్రజాజ్యోతి**



విద్యారంగ పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి చిత్త శుద్ధి లేదనేది. కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో విద్యారంగానికి కేటాయించిన నిధులను చూస్తే అర్థమవుతుందని ఇది ముమ్మాటికి విద్యార్థి వ్యతిరేక ప్రభుత్వం అని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుగులోత్ వంశీ అన్నారు. జూలూరుపాడు మండల కేంద్రంలో లో ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్త సమావేశంలో వంశీ పాల్గొని మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి కేవలం 7.3% నిధులు కేటాయించడంలోనే విద్యారంగం పట్ల ప్రభుత్వానికి ఎంత చిత్తు శుద్ధి ఉందని తెలిసిందన్నారు ప్రభుత్వం అధికారంలోకి రాకుండా అడ్డుకొని బడ్జెట్ కేటాయింపులో డొల్లతనం కనిపిస్తుంది అన్నారు కనీసం విద్యారంగానికి కేటాయించాల్సిన మినిమం బడ్జెట్ను కూడా విద్యారంగని కేటాయించకపోవడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు రాష్ట్రంలో ఎన్నికల మేనిఫెస్టోలో కనీసం 15% నిధులు కేటాయిస్తామని చెప్పిన కాంగ్రెస్ గత ఓటాన్ అకౌంట్ బడ్జెట్ కంటే తక్కువ కేటాయించడం దారుణం అని అన్నారు. యూనివర్శిటీలు అభివృద్ధి కోసం 1000 కోట్లు, పెండింగ్ స్కాలర్ షిప్స్ ఫీజు రీయంబర్స్ గురించి ప్రస్థావన లేదని ఆయన విమర్శించారు. ఇంటిగ్రెటెడ్ గురకులాలు, ఇంటర్నేషనల్ పాఠశాలలు, స్వంత భవనాలు కు నిధులు లేవు. ఈ నిధులు విద్యా అభివృద్ధి కోసం కాదు ,విద్యాదారిద్ర్యానికిదారితీస్తాయని అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి విద్యారంగా అభివృద్ధికి పేద విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించాలని ఆయన కోరారు. లేనియెడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు రామ్ చరణ్, అనిల్ కుమార్, సాయి, హేమంత్ తదితరులు పాల్గొన్నారు..

# శాంతి భద్రతలు పరిరక్షించడానికి కృషి చేస్తా : ఎస్సై రాణా ప్రతాప్





**జూలూరుపాడు, జూలై 26 ప్రజాజ్యోతి**

జూలూరుపాడు పోలీస్ స్టేషన్లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై రాణా ప్రతాప్ శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించి, మీడియా మిత్రులతో కలిసి ముచ్చటించారు . అందరినీ యోగక్షేమలు అడిగి తెలుసుకొన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ... పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు సమన్వయం అందిస్తూ,సమస్యలు పరిష్కరిస్తూ,శాంతి భద్రతలు పరి రక్షించడానికి కృషి చేస్తానని అలాగే మండలంలోని , మీడియా మిత్రులు,ప్రజలంతా సహకరించాలని కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే వారిపై చట్టరీత్యా కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో రిపోర్టర్స్ , శేఖర్, ప్రభాకర్, ఆదాం , పుల్లారావు ,సిద్దిక్ , ఇడుపుల రాజు ,సంఘం రాజు, బాలరాజు, గోపి, గోగుల వెంకటేశ్వర్లు, వీరన్న , తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా 'పొదెం మధుచంద్ర' జన్మదిన వేడుకలు



**భద్రాచలం, జూలై 26, ప్రజాజ్యోతి**

తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డిపార్ట్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, భద్రాచలం మాజీ శాసనసభ్యులు శ్రీ పొదెం వీరయ్య గారి కుమారులు యువ కాంగ్రెస్ నేత శ్రీ పొదెం మధు చంద్ర గారి పుట్టినరోజు వేడుక వరంగల్ వారి నివాస గృహంలో శ్రీ పొదెం వీరయ్య గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కోలపొడి వరుణ్, వాసిరెడ్డి సాంబశివ రావు, షేక్ అలీం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని, భద్రాద్రి రాముని దీవెనలు పొదెం మధు చంద్ర గారికి నిండుగా ఉండాలని ఆకాంక్షించారు.

## పుస్తకాలు ఇవ్వాలంటూ రోడ్డుపై బైఠాయించిన విద్యార్థులు



**ములకలపల్లి, జూలై 26, ప్రజాజ్యోతి:**

బడికి పొమ్మంటే వెళ్ళనని మారం చేసే పిల్లలను చూసే ఉంటాం. కానీ, చదువుకునేందుకు పాఠ్యపుస్తకాలు ఇవ్వాలంటూ రోడ్డుపై బైఠాయించి ఆందోళన నిర్వహించిన విద్యార్థులను చూసి ఉండరు. మండలంలోని తళ్ళపాయి గ్రామానికి చెందిన కొండ్రు జాయ్, కొండ్రు సిద్దు అనే విద్యార్థులు మండల కేంద్రంలోని ఉన్నతపాఠశాలలో జాయ్ 7వ తరగతి, సిద్దు 6వ తరగతి చదువుతున్నారు. పాఠశాలలో జాయిన్ అయ్యి నెలలు రోజులు గడుస్తున్నా పాఠ్యపుస్తకాలు ఇవ్వలేదు. పలుమార్లు ఉపాధ్యాయులను పుస్తకాలు ఇవ్వాలని అడిగిన స్టాక్ లేదని, చెపుతూ పుస్తకాలు ఇవ్వకపోవడంతో, మండల కేంద్రంలో ని ప్రధాన కూడలి నందు రహదారి పై బైఠాయించి పాఠ్య పుస్తకాలు ఇప్పించాలని ఆందోళనకు దిగారు. విషయం చర్చనీయాంశం కావడంతో స్థానిక పోలీసులు ఉపాధ్యాయులు సంఘటన స్థలానికి చేరుకుని విద్యార్థులకు నచ్చచెప్పి పాఠశాలకు తీసుకుపోవడంతో విషయం సర్దుమణిగింది.

## ఘనంగా 'పొదెం మధుచంద్ర' జన్మదిన వేడుకలు

**భద్రాచలం, జూలై 26, ప్రజాజ్యోతి**

తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పోదాం వీరయ్య కుమారులు పోదేం. మధుచంద్ర జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ భద్రాచలం మండల అధ్యక్షులు పరిమి. శ్రీనివాస రావు ఆధ్వర్యంలో భద్రాచలం వికాసం ప్రత్యేక బాలల పాఠశాల నందు గల విద్యార్థిని విద్యార్థులకూ (రాత్రి పూట భోజనం ) అన్నదానం ఘనంగా నిర్వహించరు. ఈ సందర్భంగా పరిమి శ్రీనివాసరావు మాట్లాడుతూ మధు చంద్ర ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షచారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు అడబాల. వెంకటేశ్వరరావు, బంధం శ్రీనివాస గౌడ్, తమళ్ళ. వెంకటేశ్వర్లు, సేవాదళ్ నాయకులు అశోక్, శీలం. రామ్మోహన్ రెడ్డి,శేషగిరి రావు,బత్తుల. సాంబయ్య, ,,యూత్ కాంగ్రెస్ నాయకులు కాపుల శ్రీను (ఏసు ) నాయుడు మణి, మహిళా కాంగ్రెస్ నాయకులు పందల. సరిత, జయ, హాసిమా, జ్యోతి పాల్గొన్నారు.





## గోండ్వానాలా కాలేజీ మంజూరు చేయాలని ఆర్డిఓకి వినతిపత్రం



**భద్రాచలం, జూలై 26, ప్రజాజ్యోతి**

భద్రాచలంలో గోండ్వానా న్యాయ కళాశాలను మంజూరు చేయాలని శుక్రవారం ఆర్డిఓ కార్యాలయంలో ఆర్డీవోను ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని డిమాండ్తో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం గోండ్వానా తెలుగు ఉభయ రాష్ట్రాల కన్వీనర్ సొందే వీరయ్య మాట్లాడుతూ భద్రాచలం డివిజన్ పరిధిలో గ్రామసభల వెలుగులో భూ సమస్యల పరిష్కారా నికి కృషి చేయాలని కోరారు. భద్రాచలంలో విద్యార్థుల కోసం గోండ్వానా విద్యార్థులకు కనీసం ఐదు సెంట్లు భూమి కేటాయించండి ఆర్ ఓ ఎఫ్ ఆర్ చర్ల మండలం కుదునూరు మరియు దేవరపెల్లి అర్హులైన ఆదివాసీలకు పోడు భూమి పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ, ముక్తి జనార్ధన్ రావు, సున్నం సుబ్బయ్య, పాయం సన్యాసి, కారం లక్ష్మి, కారం సుధ, పొడియం ఆదెమ్మ, పొడియం రామ అక్క పాల్గొన్నారు.

## ఏఎంసి కాలనిలో సమస్యలు పరిష్కరించాలి - ఐద్వా



**భద్రాచలం, జూలై 26, ప్రజాజ్యోతి**

శనివారం భద్రాచలం పట్టణంలో ఏ ఎం సి కాలనిలో ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా పట్టణ కార్యదర్శి డి .సీతాలక్ష్మి ,జిల్లా నాయకులు నాదెళ్ళ లీలావతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాలనీలో జరిగిన జనరల్ బాడీ సమావేశం సందర్భంగా తమ దృష్టికివచ్చిన సమస్యలపై వారు మాట్లాడుతూ మాట్లాడుతూ కాలనీలో అనేక సమస్యలు మా ఐద్వా దృష్టికి తీసుకురావడం జరిగిందని అన్నారు.కాలని వాసులు జూలై – సెప్టెంబర్ నెలల మొత్తం కాలని లోకి గోదావరి వస్తుందో అని అక్కడ కాలని వాసులు భయాందోళనకు గురవుతున్నారని అన్నారు. అలాగే అక్కడ ఉన్న ప్రజలు ముఖ్యంగా ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.కాలనిలో ప్రధానంగా వృద్ధాప్య,వితంతు,వికలాంగుల పెన్షన్లు ప్రతి నెల సరిగ్గా రావటం లేదు అని ప్రజలు అందోళను చెందుతున్నారు .పక్క రాష్ట్ర అయిన ఆంధ్ర ప్రదేశ్ లో ఇంటింటికీ పింఛన్లు తీసుకొచ్చి ఇస్తున్నారు .కానీ తెలంగాణ రాష్ట్రం లో మాత్రం ఫించను సరిగ్గా రాకపోవటం వలన ప్రజలు ఫైనాన్సియల్ గా ఇబ్బందులు పడుతున్నారు.కావున ప్రతి నెల 1వ తారీఖున పింఛను ఇంటింటికీ తీసుకురావాలి లేదా వాళ్ళ బ్యాంకు ఖాతాలో జమ చేయాలి అని వారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చెయ్యటం జరిగింది.అలానే వర్షాకాలం సీజన్ విషపు జ్వరాలు ,మలేరియా ,డెంగ్యూ వంటివి వస్తాయి కాబట్టి ప్రతి కాలనిలో హెల్త్ క్యాంప్ నిర్వహించాలి,భద్రాచలం లో దోమల విప్రీతంగా పెరిగిపోయాయి కావున దోమల మందు ప్రతి కాలని లో కొట్టించాలి ,బ్లీచింగ్ చల్లించాలి ,మురికి కాలువలు పెరిగిపోతున్నాయి తక్షణమే ఆ మురికి కాలువలను శుభ్రం చేయాలి అని వారు పట్టణ అధికారులను డిమాండ్ చెయ్యటం జరిగింది.తక్షణమే ఈ సమస్యలు పరిష్కరించాలి .పరిష్కరించని యెడల ఐద్వా గా పెద్దయెత్తున పోరాటాలు చేస్తాము అని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఐద్వా అధ్యక్షురాలు యు జ్యోతి, స్థానిక ప్రజలు సత్యవతి,కుమారి, రమ ,సుధ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు..